2024 (2) THCR

తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం, హైదరాబాద్

గౌరవనీయ న్యాయమూర్తి సూరేపల్లి నందా

రిట్ పిటిషన్ నం. 36551/2022

తీర్పు తేదీ:15.04.2024

మిస్టర్ రితేష్ కుమార్ అగర్వాల్ మరియు ఇతరులు
వర్సెస్
ఐ డి బి ఐ బ్యాంక్ మరియు ఇతరులు

ఉత్తర్వు:

పిటిషనర్ తరపున హాజరైన న్యాయవాది : శ్రీ ఎస్. రాజ గోపాలన్, ప్రతివాదుల తరపున హాజరైన స్టాండింగ్ కౌన్సెల్ శ్రీ. వి. వి. ఎస్. ఎన్. రాజుల వాదనలు విన్నాను.

2. పిటిషనర్ ఈ క్రింది విధంగా అభ్యర్థన కోరుతూ ఈ కోర్టును ఆశ్రయించారు:

"ఉద్దేశపూర్వక ఎగవేతదారులను గుర్తించే డిక్లరేషన్ కమిటీ ఉత్తర్వులు నెంబర్. డబ్లు డి సి / 25/ (ఎఫ్ ఆర్ 22) ఆర్ ఐ ఎల్ ది 12 .08.2021 ద్వారా పిటిషనర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులు గా ప్రకటించడానికి చేసిన దానిని, తదనుగుణముగా ఆర్డర్ నెంబర్ డబ్లు డి ఆర్ సి/19/(ఎఫ్ వై 2021-2022)/ ఆర్ ఐ ఎల్ ది 08.11.2021 వ తేదీ గల ఉద్దేశపూర్వక ఎగవేతదారుల సమీక్ష కమిటీ జారీ చేసిన ఉత్తర్వుల ను రద్దు చేయుటకు ఆర్డర్ గాని రిట్ గాని మరీ ముఖ్యముగా, సెర్షియోరారీ స్వభావము గల రిట్ జారీ చేయగలందులకు"

3. ఈ ప్రస్తుత రిట్ పిటిషన్ కు మద్దతుగా పిటిషనర్లు దాఖలు చేసిన పిటిషన్ అఫిడవిట్ లోని అంశములు ఈ క్రింది విధముగా ఉన్నాయి:

ఏ) ఈ కేసు లోని పిటిషనరు నెంబర్లు 1 మరియు 2, కంపెనీల చట్టం ప్రకారం స్థాపించబడి కార్పొరేటు గుర్తింపు నెంబర్ ఎల్ 17116 టి జి 2004 పి ఎల్ సి 044053 కలిగిన రాజ్ వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ లోని సస్పెండ్ అయిన ప్రమోటర్లు. సదరు రాజ్ వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఖాతా ను 1 వ ప్రతివాది ది 29.06.2014 న నాన్ పెరఫార్మింగ్ ఖాతా గా వర్గీకరించారు.

బి)   ఆ తర్వాత భారతీయ స్టేట్ బ్యాంక్ 2019 సెప్టెంబర్ నెలలో రాజ్ వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ పై కంపెనీ దివాలా తీర్మాన ప్రక్రియ [ కార్పొరేటు ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ (CIRP) ను ప్రారంభం చేయమని కంపెనీ పిటిషన్ [ ఐ బి ] నెంబర్ 747/7/హెచ్ యు బి /2019 ను దాఖలు చేసినారు. దానితో వ్యధ చెందిన పిటిషనర్లు, ఆ చర్య విఫల తేదీ అయిన 29.06.2014 కు మూడు సంవత్సరములు పైబడి ఉన్నందున కంపెనీ దివాలా తీర్మాన ప్రక్రియ దరఖాస్తు ను లిమిటేషన్ చట్టం లోని సెక్షన్ 18 ప్రకారం కొట్టివేయాలని కోరారు.

సి)   ప్రతివాది ది 18 .0 5 .2020 తేదీ గల షోకాజు నోటీసు జారీ చేస్తూ దానిలో ఉద్దేశపూర్వక ఎగవేతదారులను గుర్తించే కమిటీ పిటిషనర్ల ఖాతా నడవడిని మరియు ఋణ సదుపాయములు వినియోగము గూర్చి క్రింది విధముగా వివరించారు.

(1)   ఈ యూనిట్ ఋణదాతకు చెల్లించవలసిన బాధ్యతలో విఫలము అయిందని ఆర్థిక సహాయము తీసు న్న అవసరాలకు నిధులను ఖర్చు చేయకుండా ఇతర అవసరాలకు నిధులు మళ్లించినదని.

(ll)   ఋణదాత బ్యాంక్ గాని కన్సార్షియమ్ సభ్యులు కాని ఇతర బ్యాంక్ ద్వారా ఋణదాత అనుమతి లేకుండా నిధులను ప్రక్క త్రోవ పట్టిస్తున్నట్లు.

చతుర్వేది & కంపెనీ వారి ఫారెన్సిక్ ఆడిట్ రిపోర్ట్ ప్రకారం ఈ కంపెనీ కరెంటు ఖాతా ను 2017-2018 ఆర్థిక సంవత్సరానికి స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్ [ఎస్ సి బి] మరియు 2018 -2019 ఆర్థిక సంవత్సరానికి కార్పొరేషన్ బ్యాంక్ ద్వారాను ఋణదాత బ్యాంక్ ల అనుమతి లేకుండా నిర్వహించిరి. అందువలన ఈ కంపెనీ తన యావత్తు క్రియ ఫలాలను తన ఋణదాత ల బ్యాంకుల ముందస్తు అనుమతి లేకుండా ఇతర బ్యాంక్ ల ద్వారా చేసి నట్లు రుజువు అవుతున్నది.

డి)   ఆ పిదప 1 వ పిటిషనరు రాజ్ వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, దాని ప్రమోటర్లు/ జామీను దారులు అయిన పిటిషనర్ల తరపున ది 02 .06 .2020 తేదీ గల జవాబు ఉత్తరం ను పంపిస్తూ అందులో ప్రతివాది బ్యాంక్ చేసిన ఆరోపణలను తిరస్కరిస్తూ, బ్యాంక్ వారు ఆధారపడిన ఫారెన్సిక్ ఆడిట్ రిపోర్ట్ కాపీ వారి దగ్గర లేదని దాని కాపీని ప్రమోటర్లు తగిన వివరణ మరియు జవాబు ఇవ్వగలందులకు చతుర్వేది & కంపెనీ వారి ఫారెన్సిక్ ఆడిట్ రిపోర్ట్ కాపీని పిటిషనర్లకి అందివ్వమని కోరినారు. 1 వ పిటిషనర్ తన ది 27.11.2019 తేదీ గల లేఖ ద్వారా భారతీయ స్టేట్ బ్యాంక్ వారిని

ఫోరెన్సిక్ ఆడిట్ రిపోర్ట్ కాపీని ఇవ్వమని కోరగా, వారు వారియొక్క 29.11.2019 లేఖ ద్వారా తిరస్కరించినారు.

ఇ) ప్రతివాది బ్యాంక్ ది 04 .12.2021 తేదీ గల వారి లేఖ లో పిటిషనర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులు , ఉద్దేశపూర్వక ఎగవేతదారులను గుర్తించే డిక్లరేషన్ కమిటీ ప్రకటించినట్లు మరియు ఆ ఉత్తరం ద్వారానే తెలిసినట్లు మరియు ది. 04.04.2020 తేదీ గల పత్రికా ప్రకటనలో పిటిషనర్లకు సంజాయిషీ నోటీసు ఇచ్చినట్లు తెలియ వచ్చినట్లు తెలిపిరి. భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క ఉద్దేశపూర్వక ఎగవేతదారులను గుర్తించే డిక్లరేషన్ కమిటీ పిటిషనర్లకు వ్యక్తిగత వినికిడి ఇవ్వకుండా వారిని ఏకపక్షం గాను నిర్హేతుకంగాను ఉద్దేశపూర్వక ఎగవేతదారులు గా గుర్తించినది/ప్రకటించినది.

ఎఫ్) ఆ తదుపరి పిటిషనర్ ది 15.02.2021 తేదీ గల వినతి పత్రాన్ని ప్రతివాది బ్యాంక్ డిప్యూటి జనరల్ మేనేజర్ వారికి సమర్పిస్తూ అందులో పిటిషనర్ల యొక్క ది 02. 06.2021 తేదీ గల లేఖ లోని అంశములను పునరుద్ఘాటిస్తూ 2017-2018 మరియు 2018-2019 ఆర్థిక సంవత్సరముల రాజ్ వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారి స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్ ఖాతా ప్రకారం ఖాతా కాపీ ని జత పరచిరి.

జి) ది 26.04.2021 తేదీన ప్రతివాది జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ లో దాఖలు చేసిన కంపెనీ ఇన్ సాల్వెన్సీ రిజల్యూషన్ పిటిషన్ [ CIRP ] లో శ్రీ. టి. ఎస్. ఎన్. రాజా ను రిజల్యూషన్ ప్రొఫెషనల్ గా నియమించి కంపెనీ ఇన్ సాల్వెన్సీ రిజల్యూషన్ పిటిషన్ ప్రక్రియను ను నిర్వహించమనిరి. ది 01.06.2021 తేదీన ఇందలి పిటిషనర్ నెంబర్లు 1 మరియు 2 ను రాజ్ వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కార్యాలయముకు గాని కర్మాగారానికి గాని హాజరు కావద్దని రిజల్యూషన్ ప్రొఫెషనల్ లేఖ లో తెలిపిరి.

హెచ్ ) వ్యధితులైన 1 మరియు 2 పిటిషనర్లు కంపెనీ పిటిషన్ సి. పి. ( ఐ బి) నెంబరు 747/7/హెచ్ డి బి / 2019 లోని IA నెంబరు 277/2021లో ది 01.06.2021 తేదీ గల వివాదాస్పద ఉత్తర్వులను సవాలు చేస్తూ రిజల్యూషన్ ప్రొఫెషనల్ ను 1 వ ప్రతివాది గాను, స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిని 2 వ ప్రతివాది గాను చూపిరి.

ఐ) రాజ్ వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారు మధ్య, చిన్న, సూక్ష్మ సంస్థ [ ఏం ఎస్ ఏం ఇ]అయిన వారి యొక్క ఆసక్తిని 2021 జూలై మాసములో వ్యక్తీకరించగా దానిని రాజ్ వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారు మధ్య, చిన్న, సూక్ష్మ సంస్థ [ ఏం ఎస్ ఏం ఇ] కాదు అనే భూమికపై రిజల్యూషన్ ప్రొఫెషనల్

తిరస్కరించిరి. అందుకు వ్య ధితులైన పిటిషనర్లు కంపెనీ పిటిషన్ సి. పి. ( ఐ బి) నెంబరు 747/7/హెచ్ డి బి / 2019 లోని IA నెంబరు 370/2021 దాఖలు చేసినారు.

జె) ఆ తదుపరి ప్రతివాది పిటిషనరులు వ్యక్తిగత వివరణ కు ఉద్దేశపూర్వక ఎగవేతదారులను గుర్తించే డిక్లరేషన్ కమిటీ ముందు ది 29.07.2021 వ తేదీన వచ్చేలా 17.07.2021 తేదీ గల నోటీసు ద్వారా ఏర్పాటు చేశారు. ఇందలి 1 మరియు 2 పిటిషనర్ నెంబర్లు హాజరై ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక అందించమని మరియు రిజల్యూషన్ ప్రొఫెషనల్ పిటిషనర్లను వారి కార్యాలయముకు రావద్దని ది 01.06.2021 నుండి 29.06.2022 మధ్య కాలం లో నిషేధించినందున వారు వారి కేసు కు సంబంధిత ముఖ్య ఆధారాలను సేకరించి సమర్పించడానికి వైకల్యం అయినట్లు తెలిపిరి.

కె) ఇంకనూ, ఆ కమిటీ ప్రమోటర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారుల గా ది 12.08.2021 తేదీ ప్రొసీడింగ్స్ ద్వారా గుర్తించి పిటిషనర్ల కేసు ను ఉద్దేశపూర్వక ఎగవేతదారుల సమీక్ష కమిటీ కి రిఫర్ చేసెను. అప్పుడు పిటిషనర్లు ఉద్దేశపూర్వక ఎగవేతదారుల సమీక్ష కమిటీ 26.08.2021 తేదీ గల వినతి పత్రాన్ని ఈ మెయిల్ ద్వారా పంపుతూ అందులో పిటిషనర్ నెంబర్లు 1 మరియు 2 ను రాజ్ వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కార్యాలయముకు గాని కర్మాగారానికి గాని హాజరు కావద్దని రిజల్యూషన్ ప్రొఫెషనల్ నిషేధించినందున ముఖ్య సాక్ష్యాధారములను సేకరించ లేక పోయినట్లు, ప్రమోటర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులు గా ప్రకటించడానికి చేసిన దానిని రద్దు చేయమని ఉద్దేశపూర్వక ఎగవేతదారులను గుర్తించే కమిటీ ని కోరారు.

ఎల్) కంపెనీ పిటిషన్ సి. పి. ( ఐ బి) నెంబరు 747/7/హెచ్ డి బి / 2019 లోని IA నెంబరు 277/2021 లో 03.09.2021 తేదీ గల ఉత్తర్వుల ప్రకారం జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ ది 01.06.2021 తేదీన రిజల్యూషన్ ప్రొఫెషనల్ జారీ చేసిన ఉత్తర్వులు చట్ట వ్యతిరేకముగా ఉన్నాయని ప్రకటిస్తూ ప్రమోటర్లను [1 మరియు 2 పిటిషనర్లను] వారి కార్యాలయముకు గాని కర్మాగారానికి గాని హాజరు కావచ్చని అనుమతిని ఇచ్చినది.

ఏం) కంపెనీ పిటిషన్ సి. పి. ( ఐ బి) నెంబరు 747/7/హెచ్ డి బి / 2019 లోని IA నెంబరు 370/2021 లో 20.06.2021 తేదీ గల మెమోను రిజల్యూషన్ ప్రొఫెషనల్ దాఖలు చేస్తూ అందులో పిటిషనర్/ప్రమోటర్లు అనేక మార్లు కోరినప్పటికీ ఇందలి ప్రతివాది బ్యాంక్ ది 08.11.2021 తేదీన పిటిషనర్ ప్రమోటర్ లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులు గా గుర్తించిన నూ ఆ

విషయము ను తెలియచేయుట గాని ది  08.11.2021 తేదీ ఉత్తర్వుల కాపీని అందించుట గాని చేయలేదని తెలిపిరి.

ఎన్)  కంపెనీ పిటిషన్ సి. పి. ( ఐ బి) నెంబరు 747/7/హెచ్ డి బి / 2019 లోని IA నెంబరు 370/2021 లో జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఈ పిటిషనర్లు రాజ్ వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తరపున ది 03.08.2022 తేదీ గల రిజల్యూషన్ ప్రణాళికను ది 13.08.2022 తేదీ గల సవరించిన ప్రణాళికను బ్యాంకర్ల కన్సార్షియమ్ కు వారి సూచన మేరకు సమర్పించిననూ, ప్రతివాది బ్యాంక్ వాటిని పరిశీలించుటకు నిరాకరించుచున్నందున పిటిషనర్లకు మానసిక వ్యధ మరియు కూడిరాని నష్టములు  కలుగు చున్నాయని పిటిషనర్లు సమర్పించిరి.  కావున ఈ రిట్ పిటిషన్.

## రికార్డు పరిశీలించితిని

రిట్ పిటిషన్ నెంబర్లు 3665, 36737 మరియు 36751/2022 లో 28.09.2022 న జారీ చేసిన ఉత్తర్వులు ఈ క్రింది విధముగా ఉన్నాయి:

" ప్రతివాదుల తరపు న్యాయవాదులైన శ్రీ శ్రీనివాస్ చిట్టూరి మరియు శ్రీ వి. ఎస్. ఎన్. రాజు కోరికపై కౌంటర్ దాఖలు చేయుటకు ది 12. 10.2022 వ తేదీన లిస్టు చేయవలె.

ప్రత్యేకించి కోరినప్పటికీ, ప్రతివాది బ్యాంక్ ఫొరెన్సిక్ ఆడిట్ ను ఇవ్వలేదని మరియు రిజల్యూషన్ ప్రొఫెషనల్ పిటిషనర్ ను విధులు నిర్వర్తించకుండా ది 01.06.2021 నుండి 29.06.2022 మధ్య  కాలం లో నిషేధించారని పిటిషనరు వాదన.  అతను  జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ ఉత్తర్వుల ప్రకారం ది 29.06.2022 న రిజల్యూషన్ ప్రణాళిక ను సమర్పించెను. ఋణ దాతల కమిటీ సమావేశం ది 09.08.2022 న జరిగినది.  అయినప్పటికీ ప్రతివాది బ్యాంక్ పిటిషనర్లను ఉద్దేశపూరక ఎగవేత దారులుగా ప్రకటించినది.

ఐ డి బి ఐ బ్యాంక్ తరపున హాజరైన న్యాయవాది శ్రీ. చిట్టూరు శ్రీనివాస్ ఋణ సమాచార కంపెనీలకు  ఇప్పటకే ఐ డి బి ఐ బ్యాంక్ పిటిషనర్లను ఉద్దేశపూరక ఎగవేత దారులుగా తెలిపినది అని తెలియచేసినారు.

ఇందువలన ఈ అంశం పరిశీలించవలసి ఉన్నది.

ది 08.11.2021 నాటి ఉత్తర్వులు ద్వారా ది 12.10.2022 వరకు ఐ డి బి ఐ బ్యాంక్ ఉద్దేశపూర్వక ఎగవేతదారులను గుర్తించే కమిటీ తీసుకున్న నిర్ణయముపై తదుపరి చర్యలు తీసుకోవద్దని ఆదేశించబడినది. పిటిషనర్లకు ఐ డి బి ఐ బ్యాంక్ ఉద్దేశపూర్వక ఎగవేతదారుల సమీక్ష కమిటీ ని, భారతీయ రిజర్వు బ్యాంక్ ను పార్టీలు గా చేర్చడానికి తగిన చర్యలు తీసుకోవడానికి స్వేచ్ఛ మంజూరు అయినది.

ది 28.09.2022 న జారీ చేసిన ఉత్తర్వులు ఈ రిట్ పిటిషన్ లో ఈ తేదీకి అమలులో ఉన్నాయి.

5. ది 28.09.2022 న జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వుల ను తొలగించమని IA నెంబర్ 2/2022 ను, రిట్ పిటీషన్ నెంబర్ 36551/2022 లో 1 నుండి 3 ప్రతివాదులు దాఖలు చేసిరి.

6. 1 నుండి 3 ప్రతివాదులు దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్‌లో ప్రత్యేకించి పేరా 5 ఈ క్రింది విధముగా ఉన్నాయి:

> "5. పిటిషనర్లు వారు వారి యొక్క వాదనను అనుసరించి 34 మరియు 37 పేరాలలో వారికి ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక ఇవ్వలేదు అనే వాదన అప్రస్తుతం ఏలననగా ది 01.07.2015 తేదీన భారతీయ రిజర్వు బ్యాంక్ జారీ చేసిన మాస్టర్ సర్క్యులర్ లో ఉద్దేశపూర్వక ఎగవేతదారుల నిర్వచనములో పొందుపరచిన మరియు పిటిషనరుల పై మోపబడిన స్పష్టమైన ఆరోపణ లను తిప్పికొట్టడము లో పిటిషనర్లు విఫలం అయినారు.
>
> ఫారెన్సిక్ ఆడిట్ రిపోర్ట్ ఇచ్చే సమయములో ఋణ గ్రస్త కంపెనీ వారు ఆడిటర్ల సమక్షములోనే ఉండి 02.06.2020 & 15.02.2021 తేదీ గల ఉత్తరాలలో వారి సమర్పణ లు చేసినందున ఫారెన్సిక్ ఆడిట్ రిపోర్ట్ కాపీ ఇవ్వలేదు అనే ఆరోపణ నిరాధారము,దుర్బుద్ధి తో చేసినది అని స్పష్టం అవుతున్నది అని సమర్పించబడినది. పిటిషనర్లు వారి కి స్వల్ప కాల అవసరాల మూలధనాన్ని దీర్ఘకాల అవసరాల మూలధనానికి మళ్లించి ఋణం మంజూరు అవసరానికి కాకుండా చేసినందున ఫారెన్సిక్ ఆడిట్ రిపోర్ట్ ఈయనక్కరలేదు అని సమర్పించబడినది. పిటిషనర్లు వారి కి ఇచ్చిన ఋణాన్ని తప్పుడు వినియోగం చేశారన్న ఆరోపణ కు ఆమోదయోగ్యమైన సంజాయిషీ ఇవ్వడం లో

విఫలం అయి ఫొరెన్సిక్ ఆడిట్ రిపోర్ట్ ఇవ్వలేదనే అంశం పైనే ఆధార పడటానికి ప్రయత్నిస్తున్నారు. "

7. పిటిషనర్ల తరపున న్యాయవాది ఈ క్రింది వాదనలను సమర్పించిరి:

i) భారత రాజ్యాంగం లోని 19(1) (జి) అధికరణ ప్రకారం పిటిషనర్లకు ఈయబడిన ప్రాధమిక హక్కులను భారతీయ స్టేట్ బ్యాంక్ తీవ్రముగా ఉల్లంఘన చేసినందున పిటిషనర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా గుర్తించే డిక్లరేషన్ కమిటీ [ ఈ పిటిషన్ లోని 2 వ ప్రతివాది ] ది 12.08.2021 వ తేదీన నెంబర్. డబ్లు ది సి [WDC] 25 / [ఎఫ్ ఆర్ 22]ఆర్ ఐ ఆర్ గల ప్రొసీడింగ్‌లను, దాని పై ఉద్దేశపూర్వక ఎగవేతదారుల సమీక్ష కమిటీ [ ఈ పిటిషన్ లోని 3 వ ప్రతివాది ] ఇచ్చిన ది 08 .11.2021 తేదీన తదనుగుణముగా ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేయాలని సమర్పించిరి.

ii) పిటిషనర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా గుర్తించడానికి ఉపకరించిన ఫొరెన్సిక్ ఆడిట్ రిపోర్ట్ కాపీ ను ఇవ్వమని పిటిషనర్లు పలుమార్లు కోరినప్పటికీ ఈ ప్రతివాది దృఢముగా తిరస్కరించెను. అందువలన పిటిషనర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా గుర్తించడం ను రద్దు చేయవలసి ఉన్నది.

iii ) ది 01.06.2021 నుండి 03.09.2021 తేదీ వరకు పిటిషనర్లను కార్యాలయముకు గాని కర్మాగారానికి గాని హాజరు కావద్దని రిజల్యూషన్ ప్రొఫెషనల్ లేఖ లో తెలిపి నందున పిటిషనర్లు ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా గుర్తించే డిక్లరేషన్ కమిటీ ముందు పిటిషనర్ల ముఖ్య పత్రాలను సమర్పించడం లో నివారింపబడ్డారు.

iv) ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా గుర్తించే డిక్లరేషన్ కమిటీ పిటిషనర్లను కార్యాలయముకు గాని కర్మాగారానికి గాని హాజరు కావద్దని రిజల్యూషన్ ప్రొఫెషనల్ లేఖ లో తెలిపిన విషయము తెలిసినప్పటికీ పిటిషనర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా గుర్తించడం ను రద్దు చేయవలసి ఉన్నది.

v) పిటిషనర్లకు ఉద్దేశపూర్వక ఎగవేతదారుల సమీక్ష కమిటీ ఉత్తర్వులు అందనందున ఉద్దేశపూర్వక ఎగవేతదారుల సమీక్ష కమిటీ తన మనస్సును స్వతంత్రముగా ఉపయోగించి పిటిషనర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులను గుర్తించి ప్రకటించే క్రియను రద్దు చేయవలసి ఉన్నది.

vi) సహజ న్యాయ సూత్రములు అనుసరించకుండా పిటిషనర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా ప్రకటించి, తద్వారా దివాలా స్మృతి లోని సెక్షన్ 240 ఏ ప్రకారం పిటిషనర్లు రిజల్యూషన్ ప్రణాళికను దాఖలు చేయవలేనన్న నిబంధన ప్రకారం పిటిషనర్లు రిజల్యూషన్ ప్రణాళికను దాఖలు చేయకుండా నిలువరించుటకు, ప్రతివాది బ్యాంక్ ఉద్దేశపూర్వక ఎగవేతదారులను గుర్తించి ప్రకటించే క్రియ బ్యాంక్ దురుద్దేశ్యముతో ఉన్నందున రద్దు చేయవలసి ఉన్నది.

పైన ఉదహరించిన సమర్పణలపై ఆధారపడిన పిటిషనర్ల న్యాయవాది ఈ రిట్ పిటిషన్ ను అనుమతించవలసి ఉన్నది అని వాదించిరి.

8. ప్రతివాది బ్యాంక్ తరపు న్యాయవాది ప్రధానముగా ఈ క్రింది వాదనలను ముందుంచారు:

i) పిటిషనర్లకు ఈ జవాబు ఇస్తున్న ప్రతివాది కి వాణిజ్య ఒప్పందాలు పై ఋణగ్రస్తుదు ఋణదాత సంబంధము ఉన్నందున ఈ రిట్ పిటిషన్ రెస్పాండెంట్ బ్యాంక్ పై చెల్లనేరదు.

ii) ప్రతివాది బ్యాంక్ తన బాకీలు వసూలు చేసుకొనుటలో చట్టబద్దమైన విధి ని లేదా ప్రజా సంబంధిత విధిని నిర్వహించుట లేదు కనుక ఈ కారణం గా రిట్ పిటిషన్ నిర్వహించ బడజాలదు.

iii) ప్రతివాది బ్యాంక్ పిటిషనర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా ప్రకటించే క్రమం లో ప్రతి అడుగు లోనూ పిటిషనర్లకు వారి వాదన తెలియ చేసుకునేటందులకు తగిన అవకాశము ఈయడమైనది.

iv) ఈ జవాబు ఇస్తున్న ప్రతివాది స్వచ్ఛత తో ఈ ప్రక్రియ ను కడు జాగ్రత్తగా నిర్వహించెను.

v) పిటిషనర్లు వారి పొదుపు ఖాతా నుండి చేసిన చెల్లింపులకు సరియగు సమాధానము/జవాబు ఇచ్చుటలో విఫలం అయినందున, వారు హెచ్చు మొత్తములో ప్రతివాది బ్యాంక్ కు చెల్లించ వలసి ఉన్ననూ చెల్లింపు ను తప్పించు కొనుటకు ప్రయత్నిస్తున్నందున మరియు వ్యాజ్యానికి ఆశ్రయిస్తున్నందున వారిని ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా చేర్చమని సిఫారసు చేయవలసి వచ్చినది.

ప్రతివాదులు దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్ లోని అంశములు పైన ఉదహరించిన సమర్పణల ఆధారములు గా చేసుకొని 1, 2 మరియు 3 ప్రతివాదుల తరపు న్యాయవాది ఈ రిట్ పిటిషన్ను ప్రారంభంలోనే కొట్టి వేయమని వాదించిరి.

చర్చ మరియు ముగింపు

9. గౌరవ సర్వోన్నత న్యాయస్థానం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు వర్సెస్ రాజేష్ అగ్రవాల్ మరియు ఇతరులు అనే కేసు 2023 (6) ఎస్ సి సి 1 లో ప్రచురితమైన తీర్పులో ఖాతా ను మోసం అని వెల్లడించే సందర్భం లో ఖాతాదారులకు నోటీసు జారీ చేసి వారిని ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక లో కనుగొన్న అంశముల పై సంజాయిషీ కోరి అవకాశం ఇచ్చిన తర్వాతనే చేయాలని అన్నది. ఏదేని ఖాతా ను మోసం ది అని వెల్లడించే ముందు ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక అందించబడవలెనని ఇది సూచిస్తున్నది. పిటిషనర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా గా గుర్తించే డిక్లరేషన్ కోసం పిటిషనర్లకు ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక అందించబడి తగిన అవకాశం ఇచ్చి ఆ సహజ న్యాయ సూత్రాలను విధిగా పాటించాలని, కానీ ప్రస్తుత కేసులోని రికార్డు ఆధారము గానూ ప్రతివాది కౌంటరు అఫిడవిట్ లోని 5 వ పేరాలలో [ పైన విశదీకరించిన, సూచించినట్లు] అంగీకరించినట్లు జరగలేదని ఈ న్యాయస్థానం సూత్రప్రాయముగా అభిప్రాయ పడుతుంది.

10. ప్రతివాది బ్యాంక్ తన కౌంటర్ అఫిడవిట్ లో, ముఖ్యం గా పేరా 5 లో [ పైనుండి సంగ్రహించిన సూచించిన] విషయాలను పూర్తిగా పరిశీలిస్తే, 28.07.2021 మరియు 23.02.2022 ఉత్తర్వుల ద్వారా ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా ప్రకటించడం వలన సవాలు చేయబడిన ఉత్తర్వులు ఆమోదించడానికి ముందు పిటిషనర్లకు ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక అందించబడ లేదని పిటిషనర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా ప్రకటిస్తూ, అదే విధంగా అనుసరించాల్సిన విధానానికి విరుద్ధమని స్పష్టంగా సూచిస్తున్నారు. ప్రతివాది బ్యాంక్ ద్వారా ఉద్దేశపూర్వక ఎగవేతదారుల డిక్లరేషన్ ప్రొసీడింగ్‌లను నిర్వహించడం కోసం ప్రతివాది బ్యాంక్ తప్పును అంగీకరించినట్లు స్పష్టంగా సూచిస్తుంది.

11. రికార్డు నిశిత పరిశీలన మరియు ది 04.02.2021 తేదీ న ప్రతివాది బ్యాంక్ జారీ చేసిన ఉత్తరం చూడగా పిటిషనర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా ప్రకటించడం చేయడానికి ముందు పిటిషనర్లకు వ్యకిగాతముగా హాజరై మనవి చేసుకొనుటకు అవకాశము ఇవ్వనట్లు తద్వారా ప్రతివాది బ్యాంక్ ఒక సంస్థ కు సంబంధించిన సాక్ష్యాధారాలను సేకరించి నపుడు ఉత్తర్వు ప్రక్రియలో ప్రభావము చూపగల సంబంధిత వ్యక్తులకు అవకాశము ఇవ్వాలనే అవతలి పక్షం చెప్పేది వినాలనే [*audi alteram partem*] నియమం పాటించలేదని స్పష్టం అవుతుంది మరియు వారిపై తీసుకోబోయే చర్యను ఎందుకు తీసుకోకూడదో వ్యకిగతముగా హాజరై మనవి చేసుకొనుటకు అవకాశము ఇవ్వనట్లు తెలి చున్నది.

11. పరిగణనలోకి తీసుకోవడం:

(ఎ) 2023 (6) సుప్రీం కోర్టు కేసులు లోని 1 వ పేజీ లోని 81 మరియు 95 పేరాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు వర్సెస్ రాజేష్ అగ్రవాల్ మరియు ఇతరులు అనే కేసులో నివేదించబడిన తీర్పులో అపెక్స్ కోర్టు నిర్దేశించిన చట్టపరమైన మరియు అభిప్రాయం ప్రకారం రుణగ్రహీతల ఖాతాను సూత్రప్రాయంగా మోసం అని వర్గీకరించడం ముందు, పిటిషనర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా ప్రకటించే ముందు ప్రస్తుత కేసు వాస్తవాల నుండి ఇక్కడ ప్రతివాది బ్యాంకు అనుసరించాల్సిన సూత్రాల ను పాటించాలి ,

(బి) కేసు యొక్క పైన పేర్కొన్న వాస్తవాలు మరియు పరిస్థితులను సరిగ్గా పరిగణనలోకి తీసుకోవడం,

(సి) ది 28.09.2022 నాటి పిటిషనర్లకు అనుకూలంగా మంజూరు చేయబడిన మధ్యంతర ఉత్తర్వులు తేదీ ఈ నాటికి అమల్లో ఉన్న వాటిని సక్రమంగా పరిశీలిస్తే,

(డి) ప్రతివాది బ్యాంకు తరపున దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్‌లో ప్రత్యేకించి పేరా 5 (పైన సూచించిన మరియు సేకరించినవి) సక్రమంగా పరిశీలిస్తే,

(ఇ) ది 04.02.2022 తేదీ నాటి ప్రతివాది బ్యాంక్ లేఖలోని అంశాలను ది 28.07.2021 తేదీన 2వ ప్రతివాది ఆమోదించిన ఉత్తర్వులు, ది 23.02.2022 తేదీన 3వ ప్రతివాది ద్వారా ఆమోదించిన సవాలు చేయబడిన ఉత్తర్వులు సక్రమంగా పరిగణనలోకి తీసుకుంటే,

ప్రార్థించిన విధంగా రిట్ పిటిషన్ అనుమతించబడింది.

12. అయితే, పిటిషనర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా ప్రకటించే ప్రక్రియను ఆ ప్రకారం సలహా ఇస్తే, సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా చట్ట ప్రకారం మళ్లీ ప్రారంభించేందుకు ప్రతివాది బ్యాంకుకు స్వేచ్ఛ ఉంటుందని గమనించబడింది. అయితే, ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేదు.

ఇతర పిటిషన్లు, ఏవైనా పెండింగ్‌లో ఉంటే, మూసివేయబడ్డాయి.

★★★